ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 11
సంచిక : 71
పేజీలు : 3
శుక్రవారం, అక్టోబర్ 17, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# మద్యం దుకాణాల దరఖాస్తులు అహ్వానం

**ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ కుమార్,**



**టీ మీడియా, అక్టోబర్ 16 , మహబూబాబాద్:** ఐ ఎం ఎల్ పాలసీ (మద్యం దుకాణాలు) – 2025– 27, అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, (ఇన్చార్జి) జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రవీణ్ కుమార్ కోరారు. గురువారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఇన్స్పెక్టర్లు, చిరంజీవి, బిక్షపతి, అశోక్ లతో కలిసి ఆయన ఏర్పాట్లును పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వం ఐఎంఎల్,పాలసీ – 2025– 27, ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు జిల్లాలోని (61) షాపుల కోసం గెజిట్ ద్వారా

మిగతా 3లో





# పెరుగుతున్న భక్తులు

## తగ్గుతున్న ఆదాయం

**● భద్రాద్రిలో అసలేం జరుగుతోంది**

**టీ మీడియా , అక్టోబర్ 16 , భద్రాచలం:**

**శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా తగ్గటం చర్చకు దారి తీస్తోంది. 2021-22 నుంచి ఏటా కనిష్ఠంగా రూ.4 కోట్ల నుంచి గరిష్ఠంగా రూ.25 కోట్ల మేర రాబడి పెరిగింది. 2023-24తో పోల్చినప్పుడు 2024-25 ఆదాయం రూ.7.40 కోట్లు తగ్గటం గమనార్హం. ఫిక్స్?డ్? డిపాజిట్లను మినహాయించి నికర ఆదాయాన్ని పరిశీలించినా, ఇదే కాలానికి రూ.1.40 కోట్ల మేర రాబడి తగ్గిపోయింది.**

**దిద్దుబాటు చర్యలు అవసరం**

2023 ఏప్రిల్? నుంచి 2024 జనవరి వరకు ప్రధానమైన పది పద్దుల ద్వారా రూ.37.50 కోట్ల ఆదాయం వచ్చింది. 2024 ఏప్రిల్? నుంచి 2025 జనవరి వరకు అవే పద్దుల ద్వారా రూ.32.06 కోట్ల రాబడి సమకూరింది. ఈ పది నెలల వ్యవధిలో హుండీల ఆదాయం తగ్గింది. వివిధ హక్కులను వ్యాపారులకు కల్పించటంతో దుకాణాలు, భూముల ద్వారా వచ్చే రాబడి సైతం తగ్గినట్లు తెలిసింది. వసతి–ప్రసాదాలు, ప్రచార శాఖలు ఆశాజనకమైన రాబడి

మిగతా 2లో

# దర్యాప్తులో ఆధారాలు కీలకం

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**టి మీడియా,అక్టోబర్ 16,ఖమ్మం:** నేర దర్యాప్తులో ఆధారాలు చాలా కీలమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో గల భవనంలోని ఆధునికరించిన ఫింగర్ ప్రింట్ యూనిట్ కార్యాలయాన్ని గురువారం పోలీస్ కమిషనర్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ, ఫింగర్‌ప్రింట్ యూనిట్లలోని కార్యాచరణను వేగవంతం చేయడానికి ఆటోమేటెడ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారని అన్నారు.పోలీసు శాఖలో ఫింగర్‌ప్రింట్ యూనిట్ అనేది వేలిముద్రల శాస్త్రీయ విశ్లేషణ ద్వారా నేరాలను పరిష్కరించడానికి మరియు అనుమానితులను గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. క్రైమ్ సీన్ నుంచి వేలిముద్రలు సేకరించడం, అనుమానితుల వేలిముద్రలను రికార్డులతో సరిపోల్చడం, మరియు నేర పరిశోధనలో సహాయం చేయడం వంటి కీలక భాద్యతలునిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %డ%అర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్, ఆర్ ఐ కామరాజు, సురేష్, ఇన్స్పెక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- కపాస్ కిసాన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి**



**టి మీడియా,అక్టోబర్ 16,ఖమ్మం:** పత్తి రైతులకు దళారుల సమస్యలు లేకుండా ఇక నుంచి నేరుగా స్లాట్ బుకింగ్ పద్ధతిలో పత్తి పంటను విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర

మిగతా 2లో

# నకిలీ వే బిల్లులతో
# ఇసుక అక్రమ రవాణా

**-నిందితులు అరెస్టు**

**టి మీడియా,అక్టోబర్ 16,పినపాక ప్రతినిధి:** జగ్గారం క్రాస్ రోడ్ వద్ద 8న వాహనాల తనిఖీల్లో భాగంగా లారీ ఇసుక లోడుతో రాగా దానిని తనిఖీ చేయగా దాని డ్రైవర్ నాతి రాములు వే బిల్లునుచూపించినాడు.దానిపై అనుమానం వచ్చి గట్టిగా అడగగా అది నకిలీ వే బిల్ అని దాన్ని తమ ఓనరు హైదరాబాద్ నకు చెందిన కర్నాటి శివశంకర్ ఇచ్చి పంపినాడని తెలిపినాడు.అలాగే రామానుజవరం ర్యాంపులో ఒక వ్యక్తి తనకు డిడి లేకుండా ఇసుక లోడ్ చేసినాడనితెలిపినాడు.దీనిపై లారీని సీజ్ చేసి కేసు నమోదు చేయనైనది రామానుజవరం ఇసుక ర్యాంపు నందు తనిఖీ చేయగా అక్కడ పనిచేసే టీజీఎండిసి కి సంబంధించిన ముగ్గురు ఉద్యోగులు దగ్గ నిఖిల్ దీప్,నాగేల్లి మధు,బుల్లెద్దు అనిల్ అనువారు డిడి లేకుండా ఇసుకను లారీలో లోడ్ చేసినారని అలాగే ఇసుకను లోడ్ చేసే జెసిబి డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ దానిని లోడ్ చేసినాడని అతనికి లోడ్ చేయమని ర్యాంపులో సూపర్వైజర్ గా పని చేసే సతీష్ రెడ్డి ఫోన్ చేసి చెప్పినాడని తెలిసినది.అలాగే కర్నాటి శివశంకర్ గురించి తెలుసుకొని హైదరాబాద్ హయత్ నగర్ లోని అతని ఇంటి వద్దకు వెళ్లగా నేరం ఒప్పుకొని వే బిల్లులు తానే తయారు చేసే వాడిని దానికి ఉపయోగించే ల్యాప్ టాబ్, ప్రింటర్ అలాగే రామానుజవరం సంబంధించిన



స్టాంపును స్వాధీనం చేసుకోవడం జరిగింది. శివశంకర్ తనకు వే బిల్లు తయారు చేయడంలో తన ఊరు సంస్థాన్ నారాయణపురం మండలం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకకు చెందిన కిరణ్ అనే అతను

మిగతా 2లో




జర్నలిజం
ఉచిత శిక్షణ

టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.

సిలబస్ : సమాచర సేకరణ, వార్త రచన, పని పద్ధతులు

కనీస విద్యార్హత ఇంటర్ :

ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.

నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.

ఇట్లు
టీ మీడియా కుటుంబం

# కేజీబీవీ హాస్టల్ లో ఆరోగ్య వైద్య శిబిరం



**టి మీడియా, అక్టోబర్ 16, ముదిగొండ :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాలతోలిప్రాథమిక ఆరోగ్యకేంద్రవైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవిఆధ్వర్యంలో మండల పరిధిలోనిన్యూ లక్ష్మి పురం హాస్టల్ లో గురువారం ఉచితఆరోగ్య వైద్య శిబిరాము నిర్వహించారు. హాస్టల్ ఆవరణలో నీరు నిల్వ లేకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదుల నిర్మూలనకు హాస్టల్ విద్యార్థిని లకు ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,కిషోరా బాలికల కు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగర్తాలు,జ్వరం లు ఎమన్నా వచ్చిన ప్రతి ఒక్కరు పీహెచ్ సి కి రావాలని, వైద్యాధికారి తెలియపరిచారు. తదుపరి ప్రతి ఒక్కరికి క్యాన్సర్, టోభాకో, మానసిక ఆరోగ్యం ప్రత్యేకంగా సిపిర్ గురించి అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయంఅందె వరకు ముఖ్యమైన అవయవలకురక్త ప్రసరణ ను కొనసాగించడం లో ఇదిలి కీలక పాత్ర పోసిస్తుంది అని వైద్యాధికారి తెలపడం జరిగిందిలి అనంతరం పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి యచ్ ఓ మధుసూదాణ రావు, సూపర్ వైజర్ లత, పద్మావతి ఏ యన్ మ్ రత్నకుమారి,సంబంధిత ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.




## బీసీ రిజర్వేషన్ బంద్ కు తుడుందెబ్బ మద్దతు

**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి (కారేపల్లి) :**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్, రాష్ట్రపతి వైఖరిని నిరసిస్తూ జీవో నెం.9 ఆర్డినెన్సుపై హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఐక్య వేధిక అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు తుడుందెబ్బ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షలు బచ్చలి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులు కల్తి రాంప్రసాద్ లు తెలిపారు. భారతదేశంలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు కొంత ఉపశమనం కల్గిందన్నారు. దీనితోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు నేటికి మరింత వెనకబడి ఉన్నారని జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్ హక్కులు, ఉపాధి, ఉద్యోగాలు, విద్యా, రాజకీయ పదవులలో తగిన భాగస్వామ్యం దక్కటం సామాజిక న్యాయమన్నారు. బీసీ వర్గాల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - తెలంగాణ రైతు సంఘం



**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి (కారేపల్లి) :**
ఆరుగాలం కష్ట పడిన రైతన్నకు మద్దతు ధర దక్కాలంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన పంటలను ప్రభుత్వమే కొనాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు లు డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పత్తి పంట విస్తీరణ పెరిగిందన్నారు. పత్తి కొనుగోలుకు ప్రభుత్వం వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. మిర్చి పంటకు పెట్టుబడులు అధికంగా పెరిగాయాని దానితో పాటు దిగుబడులు తగ్గటం, రేటు లేక పోవటంతో రైతు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతు అప్పుల పాలు కాకుండా, మనోధ్యైర్యం దెబ్బతినకుండా ఉండాలని ప్రభుత్వం మిర్చి, మొక్కజోన్న, పెసర పంటలను కొనుగోలుకు కేంద్రాలని తెరవాలనికోరారు. ఆకాల వర్షాలతో పత్తి, పెసర, మొక్కజోన్న పంటలు నష్టపోయాయని, పోలాలు మేటలు వేసాయని వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఖరీఫ్ ధాన్యం బోనస్, రబీ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పండుగ కొండయ్య, వల్లభినేని మురళి, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## పాపినేని కుటుంబానికి నున్నా పరామర్శ



**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి మండలం మాధారంలో ఇటివల మృతి చెందిన పాపినేని వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమం గురువారం మాధారంలో జరిగింది. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై పాపినేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. మాధారం శాఖ కార్యదర్శి అయిన వెంకటేశ్వర్లు కుమారుడు పాపినేని నాగేశ్వరరావుకు సానుభూతిని తెలిపారు. ఈసందర్బంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాధారం ప్రాంతంలో పాపినేని వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం)కు మద్దతుదారుడిగా ఉంటూ కుమారుడు పాపినేని నాగేశ్వరరావు ను ప్రోత్సహించేవాడన్నారు. పాపినేని వెంకటేశ్వర్లు మృతి ఆ కుటుంబానికే కాక పార్టీకి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మూడు శోభన్‌నాయక్, మండల కార్యదర్శి కే.నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తులు అహ్వానం

దరఖాస్తులను కోరడం జరిగిందని, ఇప్పటివరకు (243) దరఖాస్తులు వచ్చాయని, ఇంకా రెండు రోజుల సమయం ఉన్నందున
దరఖాస్తు ద్వారాలు తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రవీణ్ కుమార్ కోరారు.అందుకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మొదటి అంతస్తులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు చేయాలనుకునే వారి కోసం దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందించడం జరుగుతుందని, జిల్లాలోని 61 మద్యం దుకాణాల కు సంబంధించి పూర్తి వివరాలను ఫ్లెక్సీ ల రూపంలో పొందుపరచడం జరిగిందని, దరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్టోబర్ 23, ఉదయం 11 గంటలకు పట్టణంలోని ఫంక్షన్ హాల్లో లైసెన్సుల కోసం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు, దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం ఎనిమిది గంటలకే ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలని కోరారు, ఫంక్షన్ హాల్ లో అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు, జిల్లాలోని 61 షాపులకు లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మరియు దరఖాస్తుదారుల నుండి మంచి స్పందన ఉందని, రాబోయే చివరి రెండు రోజులలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.



## పదోన్నతికి తగ్గ ప్రతిభ చూపాలి

**టి మీడియా, అక్టోబర్ 16,పినపాక ప్రతినిధి:**
సింగరేణిలో ఏ ఉద్యోగి కైనా పదోన్నతి కర్తవ నిర్వహణ బాధ్యతను పెంచుతుందని, పదోన్నతికి తగ్గ ప్రతిభను కనబరచాలని ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస చారి పేర్కొన్నారు. గురువారం మణుగూరు పీకే ఓసి -2 బేస్ వర్క్ షాప్ లో కొత్తగూడెం రీజియన్ లోని మణుగూరు, సత్తుపల్లి, ఇల్లందు, కొత్తగూడెంకు చెందిన బి గ్రేడ్ నుండి ఏ గ్రేడ్ కు అర్హత సాధించేందుకు 7గురు ఫిట్టర్లకు, 5గురు ఎలక్ట్రీషియన్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్ ) ఎస్ రమేష్ మాట్లాడుతూ, సంస్థ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించిన ఇంటర్వ్యూలలో మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి, సమాచారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం రమేష్ బాబు, వీరభద్రుడు, ఎస్ ఈ ( ఈ అండ్ ఎం ) సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ (కార్పొరేట్ ) కృష్ణ, డిప్యూటీ ఎస్ ఈ (ఈ అండ్ ఎం ) వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు..

## పెరుగుతున్న భక్తులు

సాధించాయి. అయినా లోపమెక్కడ జరిగిందో గుర్తించి, దిద్దుబాటు చర్యలు చేపట్టాలని రాముల వారి భక్తులు కోరుతున్నారు.

**ప్రచార ఉద్ధృతి మరింత పెంచాలి**
ప్రతి ఏడాది ఎక్కువ మంది భక్తులు భద్రాచలం తరలివచ్చేలా ప్రచార ఉద్ధృతి పెంచాలి. దాతలను ప్రోత్సహించాలి. వసతులతో పాటు అన్నదానం సామర్థ్యాన్ని విస్తరించాలి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ఉద్యోగులు అంతర్గత విభేదాలను వీడి సమష్టిగా పనిచేసేలా అధికారులు చొరవ చూపాలి. ఉద్యోగికి ఏ కష్టమొచ్చినా అధికారికి చెప్పుకొనే వాతావరణం కల్పించి, ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడం మన బాధ్యత అనే భావాన్ని పెంపొందించాలి.

**వేలం పాటల్లోనూ ఆదాయాలు పెరిగాయి**
రాములవారిని 2024 జనవరి నుంచి డిసెంబర్? వరకు 23.70 లక్షల మంది దర్శించుకున్నారు. జనవరి నుంచి సెప్టెంబర్? వరకు 17.63 లక్షల మంది వచ్చారు. ఈ ఏడాది గడిచిన తొమ్మిది నెలల్లో 19.42 లక్షల మంది రాముల వారిని దర్శించుకున్నారు. 1.79 లక్షల మంది ఎక్కువగా తరలివచ్చారు. అయితే ఇటీవల నిర్వహించిన వేలం పాటల్లోనూ ఆదాయాలు పెరిగాయి. ఇదే క్రమంలో అనుబంధ ఆలయాల విశిష్టతపై ప్రచారం కల్పించి భక్తులను రప్పించాలి. అలాగే అనవసర ఖర్చులను నియంత్రించాలి.

**రాత్రిపూట మరింత అందంగా రామాలయానికి** గల అనుబంధ ఆలయాలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. రంగనాయకుల గుట్ట నుంచి రాత్రిపూట రామాలయం అందాలు మరింత సుందరంగా కనిపిస్తాయి. గోదావరిపై ఉన్న రెండు వంతెనలు చూడచక్కగా కనులకు విందును కలిగిస్తాయి. గోదావరి కరకట్ట అందాలు ముచ్చట గొలుపుతాయి. రాత్రిపూట విద్యుద్దీపాల కాంతిలో కరకట్ట పై నుంచి గోదావరి ప్రవాహానని చూస్తే ఎంతటి వారైనా ఆనందంతో ఎగిరి గంతేయ్యాల్సిందే.



## వ్యాధి నిరోధకతకు పోషకాహారం

### ఇంటి వస్తువులతో పోషకాహారం

**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి (కారేపల్లి):**
వ్యాధి నిరోధకతను పెంచుకోవటానికి పోషకాహారం అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాబాయి అన్నారు. గురువారం కారేపల్లి మండలం గాంధీనగర్ అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని జరిపారు. పోషకాహారం లభించే కూరగాయాలు, ఇంటి వద్ద లభించే వస్తువులతో తయారి చేసిన పదార్థాలను ప్రదర్శించారు. మునగాకు, కరివేపాకు పొడిని తయారు చేసే విధానాన్ని వివరించారు. గ్రామంలో పోషకాహార ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్బంగా సూపర్‌వైజర్ గీతాబాయి మాట్లాడుతూ గర్బిణీలు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఏడు నెలల నుండి పిల్లలకు ఏ విధమైన ఆహారం తినిపించాలనే అంశంపై వివరించారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా బాలమృతం అందజేశారని ఇది బహుళార్ధ ప్రయోజనకారి అని అన్నారు. ఈకార్యంక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, అయాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ పద్దతుల్లో పత్తి కొనుగోళ్లు...

ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశ పెట్టిందని, ఈ యాప్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా సమీపంలోని ఏ జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఆ రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని, ఈ యాప్ వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ సంఖ్యను జత పరిచిన మొబైల్ నెంబర్ ను నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి నాణ్యత ప్రమాణాలు ఉంటే (8 నుంచి 12 శాతం తేమ) ఉంటే స్లాట్ బుకింగ్ రోజుకు కొనుగోలు కేంద్రాలకి తీసుకుని వెళ్లాలని, 12 శాతం మించి తేమ ఉంటే సిసిఐ వారు కొనుగోలు చేయరని అన్నారు. 8 శాతం తేమ శాతం ఉంటే రూ. 8110/-, 12 శాతం ఉంటే రూ. 7786/- మద్దతు ధర లభిస్తుందని, స్లాట్ బుక్ చేసుకున్న రోజు వెళ్లలేని పక్షంలో అట్టి స్లాట్ ను 24 గంటల ముందు రద్దు చేసుకోవాలని, ఒక రైతు మూడుసార్లు వరకు మాత్రమే స్లాట్ రద్దు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన



**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి,ఇల్లందు:** పత్తి రైతులు తమ పత్తి పంటను సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు కిసాన్ కపాస్ యాప్ ద్వారా నమోదు చేసుకోవడం, స్లాట్ బుకింగ్ చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఈ అవగాహన కార్యక్రమంలో అధికారులు రైతులకు యాప్ వినియోగ పద్ధతి, నమోదు ప్రక్రియ, పత్తి నమూనా పరీక్ష విధానం, ధరల సమాచారం, విక్రయానికి అనుసరించాల్సిన నిబంధనలను సవివరంగా వివరించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన పత్తి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానం, ఓ టీ పి ధృవీకరణ, పత్తి బరువు , ధర లెక్కింపు పద్ధతులపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్%-క్ష్మీక్ష్మీక్ష్మీ% కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్. శ్రీనివాసరావు, సిబ్బంది లక్ష్మయ్య, రంజిత్, మధు, రవి, సందీప్, మునీర్, విజయ తదితరులు పాల్గొన్నారు. అధికారులు రైతులు డిజిటల్ విధానాన్ని అర్థం చేసుకొని, సిసిఐ ద్వారా నేరుగా పత్తి విక్రయించడం ద్వారా పారదర్శకంగా, న్యాయమైన మద్దతు ధర పొందవచ్చని తెలిపారు.



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసు నిఘా

## -సీఐ మురళి స్ట్రాంగ్ వార్నింగ్

**టి మీడియా, అక్టోబర్ 16, ముదిగొండ :** మండల పరిధిలోని ఇసుక రీచ్‌ల వద్ద పోలీసు నిఘా ముమ్మరంగా కొనసాగుతోంది. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ముదిగొండ సీఐ ఓ. మురళి హెచ్చరించారు . ప్రత్యేకంగా పెద్ద మండవ, గంధసిరి, మల్లాపురం ఎక్స్ రోడ్డు ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిని ఏమాత్రం సహించబోమని, చట్టపరమైన చర్యలతో పాటు వాహనాల సీజ్‌చేయడం వంటి చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.ఇసుక రవాణాలో నిబంధనలు పాటించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరికతో పోలీసులుఅక్రమార్కులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు.పర్యావరణ పరిరక్షణ, ప్రజా హితాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ చర్యలులితీసుకుంటున్నట్లు తెలుస్తోంది.



# మణుగూరులో కార్డన్ సెర్చ్

**టి మీడియా, అక్టోబర్ 16,పినపాక ప్రతినిధి:** మణుగూరు లోని అశోక్ నగర్ ప్రాంతం లో గురువారం ఉదయంపోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సె ర్చ్ లో డిఎస్పి రవీందర్ రెడ్డి, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్ లు పాల్గొన్నారు. కార్డన్ సెర్చ్ లో అప్పటికప్పుడు ధృవపత్రాలు చూపని 58ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, ఒక ట్రాలీ సీజ్ చేసి, బెల్ట్ షాపులు నడిపే నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు.

# పామాయిల్ విత్తనాలు నాటేందుకు ఏర్పాట్లు

## హాజరు కానున్న మంత్రి తుమ్మల

**టీ మీడియా, అక్టోబర్ 16,అశ్వారావుపేట:** రెండేళ్ళు విరామం అనంతరం ఆయిల్ ఫేడ్ కేంద్రీయ నర్సరీలో పామాయిల్ మొక్కలు పెంచేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు నాటేందుకు మట్టిని సిద్దం చేసి పాలీ హౌస్ లు పునరుద్ధరించి,ప్లాస్టిక్ సంచుల్లో మట్టి నింపే పనులను ఆయిల్ఫెడ్ డీఓ నాయుడు రాధా క్రిష్ణ పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఈ విత్తనాలు నాటే శుభకార్యానికి తెలంగాణ వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,ఎండీ శంకరయ్య లు హాజరు కానున్నట్లు ఓఎస్డీ అడపా కిరణ్ కుమార్ గురువారం వెళ్ళడి చేసారు.

# 18న జరిగే బీసీల బంద్ కు సహకరించండి

## రాజకీయ పార్టీలకు బీసీ సంఘాల నాయకుల వినతి

**టి మీడియా,అక్టోబర్ 16, ఖమ్మం:** బీసీ కులస్తులకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ కు సహకరించాలని కోరుతూ గురువారం బీసీ సంఘాల ప్రతినిధులు పలు రాజకీయ పార్టీల నాయకులను కలిశారు.ఈ సందర్భంగా బీజేపీ,బిఆర్ఎస్,టిడిపి, సిపిఐ, సీపీయం,ఎం ఎల్ పార్టీల నాయకులను కలసిన వారు బంద్ కు సహకరించాలని కోరారు. బీసీల 42శాతం రిజర్వేషన్లపై కోర్టు తీర్పు కు రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు.బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ఉభయ సభల్లో ను బిల్లు ఆమోదం పొందాక ఇలా జరగడం అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని చూపుతుందన్నారు.చీకట్లో గొంగడి కప్పుకొని చాటుగా రిజర్వేషన్ ఇవ్వొచ్చా లేదా అని ప్రభుత్వం చూస్తుందాని మండి పడ్డారు.జనాభా దామాషా ప్రకారం హక్కుగా రావాల్సిన రిజర్వేషన్లను
అడ్డుకోవాలని హై కోర్టులో,సుప్రీంకోర్టులో కేసు వేశారని ఆరోపించారు. ఏది ఏమైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో 18న జరిగే బంద్ విజయవంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం,బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు,టీడీపీ నాయకులు కేతినేని హరీష్ చంద్ర,సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లాకార్యదర్శి దండి సురేష్,ఎం.ఎల్. పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మట్లాడుతూ బంద్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.ఈ



కార్యక్రమం లో బీసీ సంఘాల నాయకులు ,బొమ్మా రాజేశ్వర రావు,కూరపాటి వెంకటేశ్వర్లు,కత్తి నెహ్రూ, మేకల సుగుణారావు, పెరుగు వెంకట రమణ,స్వర్ణ కుమార్,బిచ్చాల తిరుమలరావు, పెళ్ళూరి విజయ్ కుమార్,తోడేటి లింగరాజు,శ్రీ లక్ష్మీ, నరేందర్, పోట్ల సమ్మయ్య, రాజేశ్వర రావు, సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.తొలుత బీసీ సంఘాల నాయకులు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద గల జ్యోతీ బా పూలే విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు..



# బంద్ విజయవంతం చేయాలి

## -పిండిప్రోలు రామమూర్తి బత్తిని మధు గౌడ్

**టీ మీడియా అక్టోబర్ 16, ఖమ్మం :** జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బి సి రిజర్వేషన్లను రక్షించుకోవడమే ద్వేయంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18 నా తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి, ప్రతి ఒక్క బీసీ బిడ్డ బందులో పాల్గొని మన ఐక్యతను చాటి చెప్పాలని మన రిజర్వేషన్లు మనం సాధించుకునే అంతవరకు పోరాటం చేయాలని కోరుతున్నాం అదేవిధంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ వర్కింగ్ చైర్మన్ ఆర్ కృష్ణయ్య గారు జాజులా శ్రీనివాస్ గౌడ్ గారు అన్ని పార్టీల అధ్యక్షులను కలిసి బందుకు మద్దతు కొరడం జరిగింది కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, తెలంగాణ జన సమితి, బిజెపి బిఆర్ఎస్ ఇన్ని పార్టీల మద్దతు ప్రకటించడం జరిగింది అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కూడా అన్ని పార్టీలు సహకరిస్తాయని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కూడా పాల్గొని 18న జరిగే బంద్ విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మోత్కూరు వెంకటేశ్వర చారి మొరం పాపారావు పోతగాని రమణ కుమార్ చిన్నోజు పుల్లయ్య అనుముల సోమయ్య బొల్లి నాగరాజు యాదవ్ నాగ రామాచారి యామా రవికుమార్ గుడిగంటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల అందజేత

## వ్యవసాయ అధికారిని తారా దేవి



**టీ మీడియా, అక్టోబర్ 16 ,కామేపల్లి:** మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని , కామేపల్లి మండల వ్యవసాయ అధికారి , తారా దేవి ,తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన మహిళా రైతులకు 50% , ఇతర రైతులకు 40% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు మ్యానువల్ స్ప్రేయర్లు -202పవర్ స్ప్రేయర్లు - 30 రోటావేటర్స్ -9ట్రాక్టరు పనిముట్లు -20పవర్ వీడర్-1 పవర్ టిల్లర్స్ బి2వీటికి గాను ఈ నెల 17వ తారీఖు నుంచి 24వ తారీఖు వరకు కామేపల్లి మండల%శీ% లోని వ్యవసాయ విస్తరణ అధికారి రైతు వేదిక లలో అప్లికేషన్లు స్వీకరించబడును. కావున చిన్న ,సన్న కారు మరియు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడును దీనికి కావలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్3పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్-3 రైతు పాస్ ఫోటోలు - 3దరఖాస్తు ఫారం తో కలిపి మండల మండలంలోని వివిధ క్లస్టర్ గ్రామ రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారి కి దరఖాస్తు ఫారములు ఈనెల 24వ తేదీ లోపు ఇవ్వాలని వ్యవసాయ అధికారిని , తారా దేవి తెలిపారు.మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారిని తారా దేవి తెలిపారు.

# మహిళలపై దాడిచేసిన వ్యక్తులపై కేసు



**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి (కారేపల్లి) :** మహిళలపై దాడి చేసి గాయపర్చిన ముగ్గురు వ్యక్తులపై గురువారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోద్కెంది. కారేపల్లి ఎస్సై బైరు. గోపి తెల్పినవివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం గాంధీనగర్ కు చెందిన ఈసాల కోటమ్మ ఈనెల 2వ తేదిన తన వ్యవసాయ భూమిలో గేదెలు మేపుతుండగా ఆదేగ్రామానికి చెందిన ఈసాల వెంకన్న, ఈసాల ఉదయ్, ఈసాల రాకేష్ లు దాడికి పాల్పడి గాయపరిచారు. బాధితురాలు ఈసాల కోటమ్మ పిర్యాదు మేరకు 296(బీ),115(2),74, 351(2) రి/డబ్ల్యు 3(5) బీఎన్ఎస్ సేక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# డీసీసీ అధ్యక్ష పదవికి పగడాల మంజుల దరఖాస్తు



**టీ మీడియా, అక్టోబర్ 16, సింగరేణి (కారేపల్లి) :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, కారేపల్లి మండల మాజీ ఎంపీపీ పగడాల మంజుల గురువారం దరఖాస్తు చేశారు. తన దరఖాస్తును పరిశీలించాలని ఏఐసీసీ పరిశీలకులు మహేంద్ర, జనరల్ సెక్రెటరి రవళిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలకు కొండంత అండగా ఉంటూ పార్టీ క్యాడర్ కాపాడటంలో పగడాల మంజుల కీలక భూమికను పోషించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ముఖ్య అనుచరురాలిగా ప్రత్యేక గుర్తింపు ఉన్న పగడాల మంజుల వైరా నియోజవర్గంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తో కలిసి ముందుకు సాగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంను ప్రజల దరిస్తున్నారు. దరఖాస్తును వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదిగా ఏఐసీసీ జనరల్ సెక్రెటరి రవళిరెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# నకిలీ వే బిల్లులతో

వే బిల్లులు తయారు చేయడం నేర్పించినాడని,అంతకుముందు కిరణ్ పై 2023వ సంవత్సరంలో నకిలీ వే బిల్లుల తయారు చేసినందుకు వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయి జైలుకు కూడా వెళ్లినాడని తెలిపినాడు.తాను కిరణ్ కలిసి పలు రీచ్లకు సంబంధించిన నకిలీ వే బిల్లులు తయారు చేసి పలుమార్లు ఇసుక అక్రమ రవాణా చేసినామని తెలిపినాడు.

**అరెస్టు కాబడిన వివరములు**

కర్నాటి శివ శంకర్ నాతి రాములు, ఇరగదిల్ల ఉపేందర్,దగ్గు నిఖిల్ దీప్, నాగేల్లి మధు,

**పరారీలో ఉన్నవారు**

కిరణ్ (వే బిల్లు తయారు చేసిన వ్యక్తి)

సతీష్ రెడ్డి( రామానుజవరం ఇసుక ర్యాంపు)

సుర్వే శ్రీకాంత్ ( లారీ ఓనర్)ఎవరైనా నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేసినా,చేయాలని చూసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఈ కేసులో ఇంకా కొంతమంది అరెస్టు కావలసి ఉన్నందున ఈ కేసులో ఎవరికైనా ప్రమేయం ఉంటే వారిని అరెస్టు చేయడం జరుగుతుంది.ఈ కేసుకు సంబంధించిన వివరములు గాని నకిలీ వే బిల్లుల గురించిన వివరములు గాని ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం సెల్ %చీశీ. 8712682093,ాణూఉ% మణుగూరు సెల్ నెంబర్. 8712682006 గారిని సంప్రదించగలరు.